వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 120
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
జనవరి 31, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



## గద్దర్ కు ఘన నివాళి

**ఆయన సేవలను కొనియాడిన మంత్రి సురేఖ**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో తన ఆట–పాటలతో ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన విప్లవ కవి, ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో గద్దర్ సేవలను కొనియాడారు. ఉద్యమ సమయంలో ఆయన ఎందరికో స్ఫూర్తి నిచ్చారని కొనియాడారు.

– వరంగల్ వాయిస్, హైదరాబాద్



- ఇక నుంచి ఓట్లు మావే.. సీట్లు మావే
- సమరభేరీ మోగిస్తున్న బీసీలు
- ఇది ఆరంభమే అంటూ సంకేతం
- ఈడబ్ల్యూఎస్ రద్దు చేయాలంటూ డిమాండ్
- ఫిబ్రవరి 2న వరంగల్ లో బీసీ యుద్ధభేరి
- పెద్ద ఎత్తున తరలి రానున్న జనం
- అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేయాలంటూ పోలీసులకు విజ్ఞప్తి

# ఇందాకో లెక్క.. ఇప్పుడో లెక్క

తరతరాలుగా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర అణచివేతకు గురవుతున్న బీసీలంతా ఒక్కటవుతున్నారు. ఇందాకో లెక్క.. ఇప్పుడో లెక్క అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇకనుంచి ఓట్లు మావే..సీట్లు మావే అంటున్నారు. ఫిబ్రవరి 2న హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరి ఆరంభం మాత్రమే అంటూ సంకేతాలిస్తున్నారు. రాజ్యాధికారమే లక్ష్యంగా కదంతొక్కుతున్నారు. స్థానికం నుంచి స్టేట్ వరకు తమ సత్తా చాటేందుకు సిద్ధపడుతున్నారు. జనాభాలో సగానికిపైగా ఉన్నా అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురికావడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంపద సృష్టిస్తున్నది ఎవరు.. అనుభవిస్తున్నది ఎవరంటూ ప్రశ్నిస్తున్నారు. హలో బీసీ-చలో వరంగల్ పేరిట నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరి విజయవంతం చేసే బాధ్యతను మాజీ కుడా చైర్మన్, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ భుజానెత్తుకున్నారు. బీసీ నేతలను కలుస్తూ సభ సక్సెస్ కు సహకరించాలంటూ కోరుతున్నారు. ప్రతి ఇంటి నుంచి కనీసం ఇద్దరు హాజరు కావాలంటూ పిలుపునిస్తున్నారు.

- వరంగల్ వాయిస్, హనుమకొండ

వివరాలు 2లో..



8లో..

## పన్నుల లెక్క తేల్చండి

- బడా బకాయిదారులపై దృష్టి సారించండి
- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
- ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో సమీక్ష



8లో..

## మీ సేవలు నేటి తరం వారికి ఆదర్శం

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- ఉద్యోగ విరమణ పొందిన పోలీసులకు సన్మానం



8లో..

## పోలీస్ క్రీడల్లో రాణించిన ఏసీపీలు

- సత్తా చాటిన వరంగల్ పోలీసులు
- అభినందించిన సీపీ



## ఐజేయూ డైరీ ఆవిష్కరణ

వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోదాటి గోపాలకృష్ణ అధ్యక్షతన జిల్లా అధ్యక్షులు రామచందర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి 2025 డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు జన్నుస్వామి, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని సతీష్, జిల్లా నాయకులు పెరుమాండ్ల మధుసూదన్, కలికోట శ్రీధర్, కందుల శ్రీధర్, ఎండి బాబర్, నిమ్మకాయల నరేష్, తరాల రవితేజ, కుక్కమూడి గణేష్, సత్యనారాయణ, మోహన్, కిరణ్, జగదీష్, అమరేందర్, స్వామి, ప్రశాంత్, ప్రసాద్ రెడ్డి, రమేష్, రాజు హరిప్రసాద్, చాంద్ పాషా, శ్రీనివాస్, సోమేశ్వర్, మోహన్, వికాస్, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, నర్సంపేట

# ఇందాకో లెక్క.. ఇప్పుడో లెక్క



- ఇక నుంచి ఓట్లు మావే.. సీట్లు మావే
- సమరభేరీ మోగిస్తున్న బీసీలు
- ఇది ఆరంభమే అంటూ సంకేతం
- ఈడబ్ల్యూఎస్ రద్దు చేయాలంటూ డిమాండ్
- ఫిబ్రవరి 2న వరంగల్ లో బీసీ యుద్ధభేరి
- పెద్ద ఎత్తున తరలి రానున్న జనం
- అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలంటూ పోలీసులకు విజ్ఞప్తి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** చేయీ చేయీ కలిపితేనే విజయ భేరి మోగించవచ్చని గుర్తించిన బీసీలంతా ఒక్కతాటిపైకి వస్తున్నారు. వారిని ఏకం చేసే బాధ్యతను మాజీ కుడా చైర్మన్, బీసీ వరంగల్ జేఏసీ చైర్మన్, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ భుజాన ఎత్తుకున్నారు. బీసీ నేతలను కలుస్తూ వారిలో చైతన్యం తెస్తున్నారు. స్వతంత్ర భారతావణిలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై అవగాహన కల్పిస్తున్నారు. జనాభాలో సగానికిపైగా ఉన్నా అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురికావడానికి గల కారణాలను తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా మేల్కొనకపోతే బీసీలు ఇక ఎన్నటికీ బాగుపడరంటూ హెచ్చరిస్తున్నారు. బీసీలకు కొలువులు రావాలంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### లక్షలాదిగా తరలిరావాలి..

ఫిబ్రవరి 2న హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరి సభకు లక్షలాదిగా బీసీలు తరలి వచ్చి విజయవంతం చేయాలని సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం బహిరంగ సభ ఏర్పాట్లును బీసీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం సుందర్ రాజ్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ.. గత 77 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీలపై వివక్ష కొనసాగుతోందన్నారు. ఇక వారి అటలు సాగవనే పరిస్థితికి బీసీలు చేరుకున్నారన్నారు. ఈ సభ ఆంరంభం మాత్రమేనన్నారు. హనుమకొండలో నిర్వహించనున్న రాజకీయ యుద్ధభేరి సభ..విజయభేరి సభగా మారబోతోందన్నారు. రానున్న రోజుల్లో బీసీల ఐక్యతతో తమ సత్తా ఎంటో చూపిస్తామన్నారు.

### ఓట్లు మావే.. సీట్లూ మావే..

కొన్ని దశాబ్దాలుగా మాతో ఓట్లు వేయించుకుంటూ మీరు గద్దె మీద కూర్చుంటున్నారు. ఇక మీదటి అది చెల్లదు. బీసీల మంతా ఐక్యమయ్యాం. ఇక నుంచి ఓట్లు మావే..సీట్లూ మావే అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలతో మొదలు పెట్టి, ఎమ్మెల్యే, ఎంపీ సీట్లలో సైతం 50శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీసీలంతా ఏకమైతే మీ పార్టీలకు పుట్టగతులుండవని హెచ్చరించారు.

### రద్దు చేయాలి..

జనాభాలో 6.2శాతం ఉన్న మీకు 10శాతం రిజర్వేషన్లు ఎందుకని సుందర్ రాజ్ యాదవ్ ప్రశ్నించారు. మీరు వెంటనే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలన్నారు. లేకుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు. ఇప్పటి వరకు బీసీలను బానిసలుగా..సేవకులుగానే చూశారు తప్ప లీడర్లుగా గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక మీ ఆటలు సాగవన్నారు. మొన్నటి వరకు ఓ లెక్క ఇగ ఇప్పటి నుంచి మరోలెక్క అన్నారు.

### బీసీల సత్తా చూపిస్తాం..

రేపటి భారీ బహిరంగ సభతో బీసీల సత్తా ఎంటో చూపిస్తామని మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ హెచ్చరించారు. గతంలో బీసీలు ఉసిరికాయ మూటలు ..ఐక్యం కారనే బావనలో ఉన్నారని.. కాని మీ లెక్కలు తప్పాయన్నారు. బీసీలలో వేరువేరు కులాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం బీసీలంతా ఒకే కులంగా ..అది బీసీ కులంగా ఒక్కతాటిపైకి వచ్చామన్నారు. మేం లక్ష మందితో సభ జరపాలనుకున్నాం.. కానీ ఆ సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. దీనికి అనుగుణంగా పోలీసు అధికారులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. వరంగల్ లో ఆరంభమైన సభ జింకాన గ్రౌండ్ లో విజయభేరి సభగా ముగుస్తుందన్నారు. ఈ సభతో రాష్ట్రంలో బీసీ విప్లవం రాబోతుందని తెలిపారు.

### ముఖ్య అతిథులు వీరే..

బీసీ రాజకీయ యుద్ధభేరి సభకు ముఖ్య అతిథిలుగా డీఎంకే పార్టీ ఎంపీ విల్సన్, ఆర్జేడీ పార్టీ ఎంపీ మిస్సాయాదవ్, ఎస్పీ పార్టీ ఎంపీ దర్మేంద్ర యాదవ్, ఎమ్మెల్సీలు బండా ప్రకాష్, సిరికొండ మధుసూదనాచారి, బస్వరాజు సారయ్య, తీన్మార్ మల్లన్న, సినీ యాక్టర్ సుమన్ గౌడ్ పలువురు బీసీ నాయకులు హాజరుకానున్నట్లు సుందర్ రాజ్ యాదవ్ ప్రకటించారు.

### స్వచ్ఛందంగా వచ్చేందుకు సిద్ధం.. ,

రాజకీయ యుద్ధభేరి సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్దంగా ఉన్నారని ముదిరాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ తెలిపారు. ఈ సభ తర్వత తెలంగాణలో రాజకీయ మార్పులు రాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘ నాయకులు, తెలంగాణ పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు రవీందర్, వద్నాల నరేందర్, దుస్స శివ శంకర్, రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, గిరబోయిన రాజయ్య, వేణుగౌడ్, పులి రజనికాంత్ ముదిరాజు, బుట్టి శ్యాం యాదవ్, మల్లేషం, నరేష్ గౌడ్, శ్రీనివాస్, అరుణ, ఓదేలు, సోమయ్య, కనకరాజు, సురేందర్, రాజగోపాల్, రాజమహ్మద్, కందికొండ వేణుగోపాల్, కుమారస్వామి పాల్గొన్నారు.

## యుద్ధభేరిని విజయవంతం చేద్దాం

### ఉమ్మడి వరంగల్ జిల్లా రజక సంఘం పిలుపు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఫిబ్రవరి 2న హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరి సభకు హనుమకొండ, వరంగల్ పట్టణంలోని రజకులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రజక సంఘం నాయకులు సాంబరాజు, అంకయ్య, చిట్యాల భిక్షపతి, తంగేళ్ల పెళ్లి అరుణ, రమేష్ పిలుపునిచ్చారు. రజకులు లాండ్రీ షాపులు బంద్ చేసుకోవాలని, ఏ పని ఉన్నా అన్నింటినీ పక్కనబెట్టి మన బీసీల ఐక్యత చాటుకోవాలన్నారు. విద్యా, ఉపాధి, ఉద్యోగ, వృత్తి చేసుకునే రజక కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్, వ్యాపారం చేసుకునే రజకుడికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఎలాంటి గ్యారెంటీ లేకుండా రజక భరోసా స్కీం ద్వారా రుణ పదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి సాధించుకోవాలంటే మనమందరం ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



### ఖిలా వరంగల్ లో..

ఖిలా వరంగల్ గీత కార్మిక సొసైటీ ఆధ్వర్యంలో బీసీ రాజకీయ యుద్ధభేరి హలో గౌడ.. చలో వరంగల్ పోస్టర్ ను తెలంగాణ గౌడ సంఘం నాయకులు పల్లె లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. యుద్ధభేరికి గౌడలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

## బీసీ రాజ్యాధికారం దిశగా మొదటి అడుగు

**- వరంగల్ బీసీ యుద్ధభేరీ**

వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఫిబ్రవరి 2న జరిగే బీసీ యుద్ధబేరి భారీ బహిరంగ సభ వేదిక నుండే బీసీ రాజ్యాధికారం దిశగా మొదటి అడుగు పడనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ బహిరంగ సభను విజయవంతం చేసి యావత్తు దేశం మన వైపు చూసేలా బీసీ రాజకీయ ఉద్దండులు ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. బీసీలు రాజకీయంగా ఎదిగి.. మనం ఓట్లే వేయడమే .. మన రాజకీయ వాటా కూడా సాధించేందుకు ఈ సభ నుంచి బీసీ నేతలు, కుల సంఘాల నాయకులు సమర శంఖారావాన్ని పూరించనున్నారు. రాజ్యాధికారం ఎవరో వేసే భిక్ష కాదని, అది మన హక్కు అని దిక్కులు పిక్కటిల్లేలా చాటిచెప్పేందుకు సమాయత్తమవుతున్నారు. గత 76 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో బీసీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, అనేక రకాలుగా వెనుకబాటుకు గురవుతున్నారు. దీనికి మూలం రాజ్యాధికారం మన చేతుల్లో లేకపోవడమే. ఇన్నాళ్లు ఒక లెక్క.. ఇకపై మరో లెక్క అంటూ బీసీలకు 42 శాతం రాజకీయ వాటా దక్కాల్సిందేనని పట్టుబడుతున్నారు. దండు కట్టి బీసీ బలం చూపెట్టి మన హక్కులను సాధించేందుకు పట్టుబిగిస్తున్నారు. ముఖ్యంగా బీసీలకు గత 76 ఏళ్లుగా జరుగుతున్న అన్యాయంపై గళమెత్తుతూ, భవిష్యత్తు రాజకీయ ఎదుగుదలకు ప్రత్యేక కార్యాచరణ రూపకల్పనకు పూనుకోనున్నారు. ఇప్పటికే అన్ని బీసీ కుల సంఘాలు ఏకతాటిపైకి వచ్చి ముందుకు సాగుతుండటంతో రాజ్యాధికారం మనకు అతి తక్కువ దూరంలో ఉందని చెప్పడంలో విజయం సాధించారు. ఎందుకంటే త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని బీసీ సంఘాలు మన అభ్యర్థులను బరిలో దింపి మన ఓట్లు మనమే వేసుకుంటే ఎక్కువ సీట్లు సాధించి బలం నిరూపించే అవకాశం ఉంది. దీంతో అన్ని రాజకీయ పార్టీలపై ఈ ఎన్నికల ప్రభావం చూపి వారి దృక్పథం మారే ఛాన్సు కూడా ఉంది. ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీల క్రియాశీలక సభ్యత్వాలు కలిగిన సామాజిక వర్గాలు ఎక్కువగా బీసీ సామాజిక వర్గాలే కావడంతో ఆ పార్టీలన్నీ దిగి రాక తప్పని పరిస్థితి. ఇలాంటి పరిస్థితులు రావాలంటే బీసీ ఓటు.. బీసీలకే అనే నినాదంతోనే సాధ్యం. ఇప్పటికే రాజకీయ పార్టీలకతీతంగా బీసీ మేధావులు, వైద్యులు, రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు ఒక్కటై వరంగల్ బీసీ రాజకీయ యుద్ధభేరిని జయప్రదం చేసి సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఊరు, వాడను ఏకం చేసి బీసీలలో చైత్యన్యం నింపి మనకు జరుగుతున్న అన్యాయంపై పోరాట స్ఫూర్తిని రగిలిస్తున్నారు. వరంగల్ గడ్డ మీద నుంచి మొదలైన ఏ ఉద్యమమైన, ఏ కార్యక్రమమైన అంతిమ లక్ష్యం ముద్దాడే వరకు విశ్రమించదనే సెంటిమెంట్ కూడా బీసీ రాజకీయ యుద్ధభేరికి మొదటి అడుగు ఇక్కడి నుంచి మొదలు పెట్టడానికి ప్రధాన కారణం. మేమెంతో.. మాకంతా వాటా దక్కాల్సిందే అంటూ ముందుకు సాగుతున్న ఈ రాజకీయ పోరాటంలో వెన్నుపోటు దారులను, ద్రోహులను ముందే పసిగట్టాల్సిన అనివార్యత కూడా ఉంది. ఉద్యమంలో మంచి చెడులను ఎప్పటికప్పుడూ బేరీజు వేసుకుంటూ దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగితేనే అంతిమ లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉంటుంది. ఉద్యమ ద్రోహులకు, వెన్నుపోటు దారులకు పెద్దపీట వేస్తే అన్నీ ఉద్యమాలలాగే ఇది కూడా నీరుగారే అవకాశం లేకపోలేదు. బీసీలంతా ఏకమైతే రాజ్యాధికారం మన కాళ్లకాడికి రావడం ఖాయం. రాజ్యాధికారం వస్తే చట్టసభలలో మన కోసం మనం చట్టాలు చేసుకోనే ఛాన్స్ వస్తుంది. ఈ చట్టాలతో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు అడుగులు పడుతాయి. ఇలా సాగితేనే బీసీల అభివృద్ధి సాధ్యమనే సత్యాన్ని మన బీసీలంతా గుర్తించాల్సిన అవసరం ఆసన్నమైంది. దీనికి మొదటి అడుగు వరంగల్ గడ్డ వేదిక కావడం సంతోషం. ఈ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన అవసరం ప్రతి బీసీ బిడ్డపై ఉందని గుర్తించాలి. అప్పుడే రాజ్యాధికారం దిశగా బీసీల అడుగులు పడతాయి.



- గోలి రవి ,
సీనియర్ జర్నలిస్ట్
సెల్ 9381491966

## మార్కండేయ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని శనివారం వరంగల్ జిల్లా అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పోచంమైదాన్ సెంటర్ లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. కావునపద్మశాలీలు ప్రతి ఒక్కరు ఉదయం 9 గంటలకు చేరుకొని శ్రీ భక్త మార్కండేయ దేవుని కృపకు పాత్రులు కావాలని డాక్టర్ ఆడెపు రవీందర్ నేత, వద్నాల నరేందర్ నేత, గోరంటల రాజు నేత సూచించారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, జనవరి 31, 2025

# హెల్మెట్ ధరించడంపై అవగాహన పెంచుకోవాలి

◆ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోకుండా బయట పడొచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రవాణా, పోలీసుశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన మోటారు సైకిల్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు పాల్గొన్నారు. ఐడీఓసీ కార్యాలయం నుంచి గణేష్ చౌక్ మీదుగా డా బీఆర్ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగిన ర్యాలినీ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి పలువురిని ఆకర్షించారు. అనంతరం డా బిఆర్ అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ పలువురు డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను కాపాడుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. దేశంలో సగటున 70 శాతం రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించకపడోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని, ఇది చాలా బాధాకరమని తెలిపారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలో వాహనదారులకు రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించడానికి హెల్మెట్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు పోలీస్ శాఖ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనం నడుపుతున్న కొంత మందిని జైలుకు పంపిన సంఘటనలు ఉన్నాయన్నారు. వాహన దారులు రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ప్రయాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, అదనపు ఎస్పీ బోనాల కిషన్, డీఎస్పీ సంపత్ రావు, సీఐలు నరేష్ కుమార్, మల్లేష్, ఎస్ఐలు, సింగరేణి , జెన్కో అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్స్ పై విద్యార్థులకు అవగాహన



**వరంగల్ వాయిస్, నడికూడ :** జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవంలో భాగంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిగ్నల్స్ పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులందరినీ గ్రామంలోని నాలుగు కూడలి వద్దకు తీసుకువచ్చి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సిగ్నల్స్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అందరూ తూచా తప్ప కుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తలకు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని, చిన్నపిల్లలు (మైనర్)లకు వాహనాలు నడపరాదని, వాహన దారులు సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు రాజకుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలతో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతుందని, దీంతో కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రశాంత జీవనం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవ, బత్తుల రవీందర్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# యుద్ధభేరికి బీసీలంతా తరలిరావాలి



**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ గ్రామంలో పద్మశాలి సంఘం శుక్రవారం బీసీ కార్యకర్తలు, నాయకుల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి నాయకులు మాట్లాడుతూ రాజ్యా ధికారమే లక్ష్యంగా బీసీలు కదం తొక్కుతున్నారని తెలిపారు. తరతరాలుగా రాజకీయంగా ఆర్థికంగా, సామా జికంగా బీసీలం తీవ్ర అణిచివేతకు గురవుతున్నామని, బీసీలు ఇక తమ సత్తా చాటే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. జనాభాలో సగ భాగం పైనా ఉన్నా అన్ని రంగాలల్లోను తీవ్ర అన్యాయానికి గురవు తున్నామని, ఇక సహించేది లేదంటూ రాజకీయ యుద్దబేరి మోగించేందుకు సిద్ధమవుతు న్నామని చెప్పా రు. హ లో బీసీ... చలో వరంగల్ కార్యక్రమం ఫిబ్రవరి 2న ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు లక్షలాది మందితో బీసీ రాజకీయ యుద్ధభేరి కార్యక్రమాన్ని తీన్మార్ మల్లన్న, ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించేందుకు సన్నద్ధం అవుతున్నట్లు వివరించారు. ఈ మేరకు కులాలు, రాజకీయాలకు అతీతంగా బీసీ కుల సంఘాలు, పార్టీల నాయకులు, యువత కలిసికట్టుగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సాంబారి నరేష్, గడ్డం వెంకటేష్, గడ్డం మధుకర్, చరణ్, నాగరాజు, మహేష్, పాల్గొన్నారు.

# పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన, అట్టడుగు వర్గాలకు చట్టపరమైన సహాయం అందించే లక్ష్యంతో బాలలకు లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేశామని హనుమకొండ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే అన్నారు. శుక్రవారం జిల్లా బాల రక్షా భవన్ లో జువేనైల్ కోర్ట్ న్యాయమూర్తి ఎండీ ఫరీహా అహ్మద్ తో కలిసి లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించారు. సామాన్యులకు అండగా న్యాయసేవ సంస్థ పనిచేస్తుందని పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జువేనైల్ కోర్ట్ న్యాయమూర్తి మాట్లాడుతూ బాలలు, తల్లిదండ్రులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, నిత్యం తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ చూపాలని, చట్ట వ్యతిరేక పనులు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తెలిసి తెలియని తప్పులు చేసి ఉంటే వాటి నుంచి చట్టపరంగా ఎదుర్కొందుకు నిరుపేదలు న్యాయసహాయం పొంది భావి భారత పౌరులుగా ఎదగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువేనైల్ బోర్డు సభ్యులు మేరుగు సుభాష్, డా.గోపిక రాణి, డీపీఓలు రమణ మూర్తి, రాధా రెడ్డి, ఏపీపీ రచిత, డీసీపీఓ ప్రవీణ్ కుమార్, బీఆర్ బీ అన్ని విభాగాల అధికారులు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ టి.సుభాష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధులు శుక్రవారం బాలసముద్రం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఫిబ్రవరి 3 నుంచి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం జరిగిందన్నారు. దీని వలన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు రాసే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారన్నారు. ఇంజినీరింగ్, మెడికల్, డిగ్రీ, పీజీ ప్రాక్టికల్స్ లో సీసీ కెమెరాల నిబంధన లేదని, కేవలం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, కాబట్టి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరా నిబంధన ఎత్తివేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్య ప్రతినిధులు బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజి అసోసియేషన్ అధ్యక్షులు వద్దిరాజు సత్యనారాయణ రెడ్డి, సభ్యులు షైన్ కుమార్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెంతల అశోక్ రెడ్డి, జక్కుల రాజు, సురేందర్ రెడ్డి, కందకట్ల నరేందర్, ఐలి కర్ణాకర్, సందీప్, చంద్రమౌళి, మురళి, దబ్బట మహేష్, తిరుపతి రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి పాల్గొన్నారు.

# రిటైర్ మెంట్ వృత్తికే.. వ్యక్తిత్వానికి కాదు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పదవీ విరమణ పొందిన ఎస్ఐ భీమారెడ్డి, ఏఎస్ఐ తారాచంద్ కు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ డిపార్ట్ మెంట్ లో 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని శుక్రవారం పదవీ విరమణ చేసిన భీమారెడ్డి, తారాచంద్ లకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపిక అందచేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్ మెంట్ లో సుదీర్ఘంగా 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ, ఏఎస్ఐ వరకు పదోన్నతి పొంది ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఒకరని, ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చన్నారు. ఈ సమావేశంలో పదవీ విరమణ చేసిన రవీందర్, ఎస్ఐ విధి నిర్వహణలో ఎదురైన అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. “పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు”అని కొనియాడారు. పదవీ విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు, సీఐ దేవేందర్, ఆర్.ఐ నాగేశ్వర్రావు, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆటోనగర్ లోని జువెనైల్ వెల్ఫేర్ కరెక్షన్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ లో ఎంజీఎం అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీ.పీ యూనిట్) డాక్టర్.యశస్విని ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.యశస్విని మాట్లాడుతూ విద్యార్థులందరికి ఆరోగ్యంపై అవగాహన కల్పించామని తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి ఆహారం, గుడ్లు, పాలు తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ చందర్ రావు, రామచంద్రయ్య, రామ రాజేష్ ఖన్నా, స్కూల్ సూపర్ వైజర్ జి.అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ముందడుగు

## సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్



**వరంగల్ వాయిస్, చిల్పూర్ :** విద్యతోనే ముందడుగు సాధ్యమని, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని సైకాలజిస్ట్ డాక్టర్ అశోక్ అన్నారు. శుక్రవారం ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చిల్పూర్ కేజీబీవీలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఫలితాలను పెంపొందించుట కోసం ఉచితంగా ప్రేరణ సదస్సులు నిర్వహించనున్నామని, విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. విద్యార్థులు చదువుకునే పద్ధతులు, భయాందోళనలను ఎలా అధిగమించాలి, జీవితంలో కష్టాలు ఎలా ఎదుర్కోవాలి వంటి పలు పలాంశాలపై సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రశాంతి, ఉపాధ్యాయ బృందం సోనీ, రాధిక, హేమలత, అరుణ, సరితలతో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మందకృష్ణకు పద్మశ్రీ మాదిగ జాతి ఔన్నత్యానికి చిహ్నం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం అనేది యావత్ మాదిగ జాతి ఔన్నత్యానికి చిహ్నమని మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ అన్నారు. ఉద్యమాల పితామహుడు పోరాటాల పురిటిగడ్డ ఓరుగల్లులో జన్మించడం మాదిగ జాతికి గర్వకారణమని, పద్మశ్రీ అవార్డు ఇచ్చిన సందర్భంగా పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ కవులు కళాకారుల అనుబంధం సంఘాల మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ, మాదిగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోకిల రవి మాదిగ, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామంచ రాజేందర్ మాదిగ, కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుముల కృష్ణ మాదిగ, కళాకారుల సంఘం కొయ్యడ విష్ణు మాదిగ, డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడికొండ సంపత్, మాజీ కౌన్సిలర్ ఏకు సుధీర్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ ప్రమోద్, మాదిగ చిలువేరు ప్రవీణ్ మాదిగ, చిలువేరు భాను మాదిగ, కొయ్యడా అఖిల్ మాదిగ, కొయ్యడ నాగరాజు మాదిగ, మంగళపల్లి ధోని మాదిగ, మంగళపల్లి నరేష్ మాదిగ, సుధాకర్ మాదిగ, పసుల సదానందం మాదిగ, చెరుకు వేణు మాదిగ, కోకిల రమేష్ మాదిగ, రేణిగుంట్ల అశ్విన్ మాదిగ, కోయిల కిరణ్ మాదిగ, మామిడి పవన్ మాదిగ, మంద అభిరామ్ మాదిగ, గోవింద సురేష్ మాదిగ, మాదిగ రక్త బంధువులు పాల్గొన్నారు.

# ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్ కు సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ గా ప్రస్తుతం ఇంచార్జిగా కొనసాగుతున్న డాక్టర్ కిశోర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూర్తి స్థాయిగా గురువారం బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు శాలువాతో సన్మానం చేసి పూలబొకే అందజేశారు. ఎంజీఎం హాస్పిటల్ లో పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో డీఎంహెచ్ఓ సూపరింటెండెంట్ కిషోర్ ప్రత్యేక చొరవ తీసుకుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసం

## అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వీరస్వామి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వేగంగా ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ, నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ రంగానికి పెద్ద పీట వేస్తున్నారని అసిస్టెంట్ ప్రొఫెసర్ వీరస్వామి అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షతన జరిగిన పార్టీ అధ్యయన తరగతులలో వీరస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ మూలంగా అంతరాలు పేద, ధనిక, మధ్య తారతమ్యాలు పెరుగుతున్నాయని, ఇది మానవ అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా భావించాలన్నారు. దేశంలో రాజకీయాలను శాసిస్తూ కార్పొరేట్ సంస్థలు కీలకపాత్ర పోషిస్తున్నాయని, ధనిక పేదల మధ్య తారతమ్యాలు కొనసాగుతూ మానవ అభివృద్ధి విధ్వంసం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసీ, రక్షణ రంగం, తపాలా, రవాణా ఎయిర్ వేస్, పరిశ్రమలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టడం వెనుక ప్రజలకు ఉపాధిని దూరం చేసేందుకేనని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు హామీ ఏమైందని, దేశం అభివృద్ధి కావాలంటే ధనిక పేద తేడా లేకుండా ఉండాలంటే విద్య, వైద్యం, న్యాయం ప్రభుత్వ రంగంలో కొనసాగాలన్నారు. దాని వలన నిరుద్యోగం పెనుభూతంలా పెరిగిపోతూ ఉందని చెప్పారు. ఈ శిక్షణ తరగతులలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, మునిగాల భిక్షపతి, భాషబోయిన సంతోష్, నాయకులు జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, మాలోత్ శంకర్ నాయక్, కొట్టె వెంకటేష్, ప్రణీత్ గౌడ్, గోకల రాజయ్య, వేల్పుల చరణ్, రవితేజ పాల్గొన్నారు.

# కేయూ నూతన రిజిస్ట్రార్ గా ఆచార్య వి.రామచంద్రం



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ నూతన రిజిస్ట్రార్ గా ఆచార్య వి.రామచంద్రంను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, అడ్మినిస్ట్రేషన్ విభాగ సహాయ రిజిస్ట్రార్ సీహెచ్ ప్రణయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్య రామచంద్రం విశ్వవిద్యాలయంలో 1991వ సంవత్సరంలో ప్రవేశించారు. గతంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా, విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారిగా, పొలిటికల్ సైన్సు విభాగ అధిపతిగా, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా పని చేశారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయ దూర విద్య కేంద్ర సంచాలకులుగా, సైకాలజీ విభాగ అధిపతిగా, కాలేజీ డెవలప్ మెంట్ కౌన్సిల్ డీన్ గా, విశ్వవిద్యాలయ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేస్తున్నారు. జనవరి 31న ఆచార్య పి.మల్లారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. 33 సంవత్సరాల బోధనా, పరిశోధన అనుభవం, ఆచార్య రామచంద్రం నేతృత్వంలో ఆరుగురు పరిశోధకులు డాక్టరేట్ పొందారు. నలుగురు పరిశోధకులు ఎంఫిల్ పట్టా పొందారు. 47 సెమినార్ లు, కాన్ఫరెన్స్ హాజరయ్యారు. 34 కు పైగా పత్రాలను వివిధ సెమినార్ ల లో పత్రాలు సమర్పించారు. రెండు పుస్తకాలు ముద్రితం చేశారు. 31పైగా పబ్లికేషన్లు కలిగి ఉన్నారు. ఆచార్య రామచంద్రం పొలిటికల్ సైన్సు, సైకాలజీ, విద్యా విభాగంలో డాక్టరేట్ పొందారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య వి.రామచంద్రంను అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణపై కమిటీల పేరుతో కాలయాపన



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** ఎస్సీ వర్గీకరణపై సీఎం రేవంత్ రెడ్డి కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని మాజీ డిప్యూటీ సీఎం డా. రాజయ్య మండిపడ్డారు. హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం తాటికొండ రాజయ్య ప్రెస్ మీట్ నిర్వహించారు. రేవంత్ రెడ్డి ముందు ఏమో మాదిగ వాళ్లకు నా మద్దతు అంటూ వెనుక నుంచి మాల వాళ్లను ముందుకు తోస్తున్నాడని అన్నారు. అసెంబ్లీలో నిండు సభ సాక్షిగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తున్నామని చెప్పి ఇప్పుడు కమిటీల పేరుమీద కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ చేసి ఎక్కువ శాతం జనాభా కలిగిన మాదిగలకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే తన సీఎం పదవి పోతుందేమో అని రేవంత్ రెడ్డి భయపడుతున్నాడు. ఎందుకంటే పైన క్యాబినెట్ నుంచి ఇక్కడ క్యాబినెట్ వరకు అందరూ మాలలే ఉండే సరికి ఆయనకు పదవి భయం పట్టుకుందన్నారు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ జరగకపోవడం వలన మొన్న ప్రకటించినటువంటి టీచర్ల పోస్టులలో, ఎంబీబీఎస్ సీట్లలో అత్యధిక శాతం సీట్లు మాలలకే దక్కాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన మనసు మార్చుకుని ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన ప్రకటన చేయకపోతే రాబోవు కాలంలో మాదిగలంతా ఏకమై తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఐపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి




**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** దళిత కుటుంబంపై కక్ష్య పూరితంగా వ్యవహరించిన జమ్మికుంట సీఐపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని సామాజిక కార్యకర్త షేక్ సాబిర్ అలీ, దళిత నాయకుడు అంబాల రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సామాజిక కార్యకర్త షేక్ సాబిర్ అలీ, దళిత నాయకులు అంబాల రాజు, బాధితులు కాటిపల్లి లక్ష్మి, తాగూర్ సుశీల కుటుంబీకులు జమ్మికుంట పట్టణంలో విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దళిత సంఘ నాయకుడు అంబాల రాజు మాట్లాడుతూ ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి సంబంధించి సామాన్య పౌరులతో పాటు అధికారులు కూడా కుల వివక్షకు గురవుతున్నారని అన్నారు. ఈ విషయమై డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీ కాకుండా జ్యుడీషియల్ ఎంక్వైరీ జరపాలని మీడియా ముఖంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాధితురాలు కాటిపల్లి సంధ్యారాణి మాట్లాడుతూ సీఐ అరాచకాలు మూలంగా నేను నా కట్టు బట్టల్లో మాత్రం పోసుకోవాల్సిన దుస్థితి కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి, ఈ విషయంలో సీఐని కాపాడుతున్న ఏసీపీపై కూడా క్షేత్రస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఐ అక్రమాలపై డిపార్ట్ మెంటల్ ఎంక్వైరీ కాకుండా సిట్ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను కోరారు. లేకుంటే ముఖ్యమంత్రి ప్రజా పాలనలో ఫిర్యాదు చేయడంతో పాటు వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాలతో కలిసి న్యాయం కోసం చట్టానికి లోబడి రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# రహదారి భద్రత మన అందరి బాధ్యత

## ■ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**వరంగల్ వాయిస్, ములుగు :** సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రహదారి భద్రత మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయం నుంచి జాతీయ రోడ్డు భద్రతా మసోత్సవం ముగింపు సందర్భంగా రహదారి సురక్ష అభియాన్-శ్రద్ధ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రహదారి భద్రత మన అందరి బాధ్యత.. సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు రక్షించాలన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 1న ప్రారంభించిడం జరిగిందన్నారు. జిల్లాలో రవాణా శాఖ అధికారులు, ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ప్రచారం సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రతలో ప్రజలు భాగస్వామ్యం అయితే ప్రమాదాలు నివారించవచ్చని ఆయన తెలిపారు. వాహనాలను అందరూ జాగ్రత్తగా నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ పర్వ్ కార్యక్రమంలో డీపీఆర్ఓ రాజేంద్ర ప్రసాద్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** గణతంత్ర దినోత్సవ సందర్భంగా న్యూఢిల్లీ ఎర్ర కోట ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారత్ పర్వ్ లో మహబూబాబాద్ డీపీఆర్ఓ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. తెలంగాణ శకటం, తెలంగాణ టూరిజం పెవిలియన్, ఫుడ్ కోర్ట్ ను రాజ్ గోండ్ గిరిజనుల గుస్సాడి, పేరిణి తాండవ నృత్యా కొమ్ముకోయ ప్రదర్శన జరిగిందని ఆయన తెలిపారు. తెలంగాణ సంస్కృతి, కళ వారసత్వం తెలంగాణ రాష్ట్ర సుస్థిర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది. అలాగే విభిన్న అందాలను ప్రదర్శించే సహజ, సాంస్కృతిక పర్యాటక ప్రదేశాలతో రూపొందించిన తెలంగాణ రాష్ట్రం శకటం సందర్శకులను అమితంగా ఆకట్టుకుంటుందన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు పర్యాటక ప్రదేశాలతో రూపొందించిన తెలంగాణ శకటాన్ని సందర్శకులు ఆసక్తిగా తిలకిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ వేడుకల్లో పాల్గొనే గొప్ప అవకాశం కల్పించిన స్పెషల్ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అడిషనల్ డైరెక్టర్ డీఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వరరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# ప్రగతి సీడ్స్ మిరప క్షేత్ర ప్రదర్శనలు




**వరంగల్ వాయిస్, రేగొండ :** ప్రగతి సీడ్స్ మిరప పంటల వారి ఆధ్వర్యంలో సాగవుతున్న పంటలకు క్షేత్ర ప్రదర్శనకు నిరంతరంగా రైతులు పెద్ద ఎత్తున తరలివెళ్లి రైతుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు భూపాలపల్లి తదితర మండలాలలో ప్రగతి సీడ్స్ మిరపరకం ప్రజస్విని, దేవర మిరప పంటల తోటలు చూసేద్దాం రండి అనే కార్యక్రమానికి తరలుతున్నారు. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ మండలం రోటి బండ తండా గ్రామానికి చెందిన రైతులు ప్రగతి సీడ్స్ వారి మిరప రకములు ప్రయశ్విని, దేవర తోటలను చూడడానికి డోర్నకల్ మండలం సీతారాంపురం గ్రామానికి రావడం జరిగినదని రైతులు పేర్కొంటున్నారు. సీతారాంపురం గ్రామానికి చెందిన రైతు ఇంజం కృష్ణయ్య ఆరు ఎకరాలలో ప్రగతి సీడ్స్ వారి ప్రజశ్విని, దేవర విత్తనాలు నాటి ఎకరానికి సుమారు 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అంచనాతో మిరప క్షేత్ర ప్రదర్శనలకు వచ్చిన వారికి సాగు చేస్తున్న రైతులు చూపించడం జరుగుతుందన్నారు. ప్రగతి సీడ్స్ వారి మిరుప రకాలు చూడడానికి వచ్చిన రైతు సోదరులు ఈ రకాలు ఇంత ఎక్కువ దిగుబడులు ఎలా వస్తున్నాయని రైతు ఇంజం కృష్ణయ్యను అడిగి తెలుసుకోవడం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు భూక్య జనార్ధన్, బానోత్ గణేష్, అజ్మీర చక్రు, బానోత్ రామన్న కంపెనీ ప్రతినిధులు విజేందర్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తక్కళ్లపల్లి జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు శుక్రవారం హనుమకొండలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ ను తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కట్ చేయగా పలువురు సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, పంజాల రమేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, మునగాల భిక్షపతి, బాషబోయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, యేషబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, మాలోతు శంకర్ నాయక్, కండె నర్సయ్య, కొట్టె వెంకటేష్, ప్రణీత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సాంబయ్యకు నంది అవార్డు ప్రదానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కేపీఎస్ ఏసీ కన్వెన్షన్ హాల్ శివనగర్ లో ప్రిన్సెస్ ఉమెన్స్ బ్యూటీ సొసైటీ వారి ప్రిన్సెస్ ఉమెన్స్ బ్యూటీ మాషం స్టూడియో పీబీఎంఎస్ ప్రెసిడెంట్ తాళ్ల సునీత రాజ్, వైస్ ప్రెసిడెంట్ ఊర్వశి పటేల్ చేతులు మీదుగా ముద్రబోయిన సాంబయ్యకు నంది అవార్డు అందుకున్నారు. సాంబయ్య చిన్ననాటి నుంచి బుర్ర కథలపై ఎక్కువ ఆసక్తి ఉండేది. పండుగ సందర్భాలలో నాటికలు, నాటకాలు వేస్తుంటే ఆసక్తిగా తిలకించేవాడు. తన 18వ ఏటా బుర్ర కథ చెబుతూ ప్రజల మెప్పు పొందారు. పల్నాటి వీరచరిత్ర, అల్లరి సీతారామ రాజు, బ్రహ్మగారి, వాస్తు బుర్ర కథలు ఉమ్మడి వరంగల్ జిల్లానే కాకుండా హుజురాబాద్, హుస్నాబాద్, కరీంనగర్ లోని పల్లె పల్లె తిరుగుతూ బుర్రకథలు చెబుతూ ప్రజలను చైతన్యవంతులను చేశారు. ‘2016న తెలంగాణ ప్రజానాట్యమండలి లో చేరి ప్రజా కళాకారుడిగా గుర్తింపు పొందాడు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో వందల వేదికలపై పాటలు పాడుతూ నాటకాలు వేస్తూ బుర్రకథలు చెబుతూ తెలంగాణ ప్రజలను చైతన్యవంతులను చేశారు. అంతేకాకుండా రంగస్థల పౌరాణిక పద్య నాటకాలలో రాణిస్తూ శ్రీకృష్ణ రాయబారం, గణపతి మహత్యం, రామాంజనేయ యుద్ధం, మై రావణ తదితర నాటకాలలోపాత్రలను చక్కగా పోషించినందు కళామ తల్లికి చేసిన సేవలను గుర్తించి ప్రిన్స్ స్ ఉమెన్స్ బ్యూటీ సొసైటీ వారు బంగారు నంది అవార్డు ఇచ్చినందుకు ముద్రబోయిన సాంబయ్య పీబీఎంఎస్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొత్తవాడలో కోతుల పట్టివేత



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 22వ డివిజన్ కొత్తవాడ ప్రజలు కోతుల బెడదతో ఇబ్బంది పడుతున్న ప్రజల విజ్ఞప్తి మేరకు తోట మైదానంలో కోతుల బెడద గురించి మున్సిపల్ సిబ్బందితో మాట్లడి కోతుల బోను ఏర్పాటు చేశారు. ఈ బోన్ లో బంధించిన కోతులను స్థానిక 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ స్వామి మున్సిపల్ సిబ్బందితో తరలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ శివ, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# యుద్ధభేరి మహాసభకు బీసీలు దండెత్తాలి

## ■ రానున్నది బీసీల రాజ్యమే



**వరంగల్ వాయిస్, పాలకుర్తి టౌన్ :** ఫిబ్రవరి 2న హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, నిరుద్యోగ జేఏసి కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో యుద్ధభేరి పోస్టర్లను ఆవిష్కరించి, నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరం స్టేట్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కూరపాటి రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ దుస్స శివశంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ లు మాట్లాడుతూ రాజకీయ యుద్ధభేరి మహాసభకు స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా కోసం, బీసీ బిడ్డల పొట్టకొడుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు కోసం, బీసీ కులాల రక్షణ కోసం బీసీ యాక్ట్ సాధన కోసం బీసీలందరూ దండెత్తి తరలిరావాలని కోరారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా”చందా మల్లయ్య, ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి మామిండ్ల లక్ష్మణ్, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొమ్మిశెట్టి ఎల్లేష్, నాయీ బ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షులు జంపాల కృష్ణ, పద్మశాలి సంఘ టౌన్ అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు, కాటబత్తిని రమేష్, పెనుగొండ వెంకటేశ్వర్లు, సమ్మయ్య, కామారపు సునీల్, చిలకమారి శ్రీధర్, ఎనగందుల శ్రీనివాస్, పెనుగొండ సోమశేఖర్, వల్లాల సునీల్, అంజి తదితర కులసంఘ నాయకులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శుక్రవారం, జనవరి 31, 2025

# జంతువుల పట్ల ప్రేమ, జాలి చూపించాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ప్రజలు జంతువుల పట్ల ప్రేమ, దయ, జాలి, కరుణ కలిగి ఉండి వాటిపట్ల ప్రేమతో వ్యవహరించాలని పశు వైద్యులు డాక్టర్ నాగేశ్వర రావు కోరారు. జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా డోర్నకల్ మండల ప్రాథమిక పశువైద్య కేంద్రంలో కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలను వేశారు. జడ్పీ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా జంతు సంరక్షణ చట్టాలు సంక్షేమం గురించి వివరించారు. ప్రజలు విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగించటం వల్ల వాటిని తిన్న పశువులు మరణిస్తున్నాయని విచక్షణ రహితంగా అడవిలో చెట్లను నరకడం వలన అడవి జంతువులు ఆవాసం కోల్పోయి జనావాసంలోకి వస్తున్నాయని తెలిపారు. ఎండాకాలంలో పక్షులు అంతరించిపోకుండా వాటికి ఇంటి వద్ద నీటి వసతి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మా, డాక్టర్ సురేష్ కుమార్, హెచ్ఎం నర్సింహా రావు, చంద్రయ్య, సులేమాన్, వెంకన్న, పశు మిత్రలు రజిని,హేమలత, అశోక్, చేతన్ పాల్గొన్నారు.

# జాతీయ క్రీడలకు ఎల్.బీ కళాశాల విద్యార్థి ఎంపిక



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే 38వ జాతీయ క్రీడలకు లాల్ బహదూర్ కళాశాలలో సీఈసీ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ మీడియం చదువుతున్న ధనుర్కర్ శాలిని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డీహెచ్ రావు తెలిపారు. ఈ పోటీలు ఫిబ్రవరి 7 నుంచి 12 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున నెట్ బాల్ క్రీడలో ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జాతీయ క్రీడలలో శాలిని ఎంపిక కావడం పట్ల కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ, సెక్రటరీ కం కరస్పాండెంట్ వినయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రాజేందర్ రెడ్డి, ఇంటర్మీడియట్ కోఆర్డినేటర్ కెప్టెన్ డాక్టర్ ఎం.సదానందం, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.ప్రభాకర్, గేమ్స్ కమిటీ సభ్యులు ఏ.రాఘవేందర్ రెడ్డి, వి.మధుకర్ రావు, కొత్తపల్లి సుధాకర్, సుచిత్ర, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# ఐజేయూ అధ్వర్యంలో సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని మార్ ఫంక్షన్ హాల్ లో ఐజేయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోదాటి గోపాలకృష్ణ అధ్యక్షతన జిల్లా అధ్యక్షుడు రామచందర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రామచందర్ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యలను పరిష్కరించడంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ముందుంటుందని ఆయన అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక సభ్యుడు సైనికుడి లాగ పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షుడు జన్నుస్వామి, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని సతీష్, జిల్లా నాయకులు పెరుమాండ్ల మధుసూదన్, కలికోట శ్రీధర్, కందుల శ్రీధర్, ఎండి బాబర్, నిమ్మకాయల నరేష్ ,తరాల రవితేజ, కుక్కమూడి గణేష్ ,సత్యనారాయణ, మోహన్,కిరణ్,జగదీష్, స్వామి, ప్రశాంత్, ప్రసాద్ రెడ్డి, రమేష్, రాజు హరిప్రసాద్, చంద్ పాషా, శ్రీనివాస్, సోమేశ్వర్, మోహన్ , వికాస్, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

➲ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కుల జన గణన సంఖ్య ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు అన్నారు. బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు టి.వెంకట్రాములు అధ్యక్షతన వరంగల్ ఐరన్ అండ్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ లో ప్రవేశపెట్టిన తీర్మానాలను ఆమోదించినట్టు తెలియజేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఇవ్వడం కాకుండా, బీసీ కులగణన ప్రకారం తేలిన సంఖ్యకు అనుగుణంగా మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయాలని, ఈ నెల 7న జరిగిపోయే శాసన సభ సమావేశాల్లో దేశంలో వెంటనే కుల గణన చేపట్టాలని, అందుకు పార్లమెంట్ లో బిల్లు ఆమోదించి రాష్ట్రపతి ఉత్తర్వులను ఇప్పించాలన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేయడం ద్వారా బీసీల ఎడల కాంగ్రెస్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. బీసీలకు మంత్రిత్వ శాఖను వెంటనే ఏర్పాటు చేయాలి, కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీలకూ ప్రత్యేకంగా సగం బడ్జెట్ కెటాయించాలి, ఉచిత విద్యా, వైద్యం కార్పొరేట్ స్థాయిని మించి అందివ్వాలన్నారు. ఆరోగ్యశ్రీ , ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలు వెంటనే రద్దు చేయాలి, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు వడ్డీలేని ఋణాలు, ఉన్నత చదువులకు బీసీ విద్యార్థులకు సబ్సిడీతో కూడిన ఋణాలు ఇవ్వాలి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపి ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలని, ప్రభుత్వ , ప్రైవేటు రంగాల్లో బీసీ కుల గణన ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానాలను ఆమోదించారు. భవిష్యత్తు లో ఈ తీర్మానాలు అమలు కోసం క్షేత్ర స్థాయిలో బీసీ హక్కుల సాధన సమితి బీసీల దగ్గరకు వెళ్లి చైతన్యం చేస్తుందంటున్నారు. , హక్కుల కోసం ఎమ్మెల్యే, ఎంపీ క్యాంపు ఆఫీసులలో ఎమ్మెల్యేలను, మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం కుల గణన కోసం బిల్లు పెట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచడానికి ఛలో రాజ్ భవన్ కార్యక్రమం చేపట్టాలని ఈ కౌన్సిల్ లో తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. అన్ని జిల్లా, మండల, గ్రామీణ ప్రాంతాల్లో ఐక్య బీసీ కమిటీల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ కౌన్సిల్ రాష్ట్ర కమిటీ ఆఫీసు బేరర్ గా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామిని తీసుకున్నారు. ఈ కౌన్సిల్ సమావేశంలో తాటి వెంకటేశ్వర్లు ఖమ్మం, వనం సత్యనారాయణ మంచిర్యాల, ఎస్ వెంకటయ్య మేడ్చల్, వలబోజు వెంకన్న, ఓర్సు రాజు, చీకటి ప్రకాష్, బొట్ల శ్రీనివాస్ మేకల రవి, పనాస ప్రసాద్, సీపీఐ కార్యదర్శి, సహాయ కార్యదర్శులు సౌహార్ధ ప్రతినిధులుగా పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం




**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్ఐలు సారంగపాణి, రవీందర్, రమేష్, గోవర్ధన్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ అంబర్ కిషోర్ ఝా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీసేవలను నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదని, ఆరోగ్యం శ్రద్ధ వహించాలని నిత్యం వ్యాయామం కోసం కొద్ది సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సురేష్ కుమార్, ఏసీపీ పార్థసారథి, సురేంద్ర, ఆర్.ఐలు సతీష్ , శ్రీనివాస్ ఆర్ఎస్ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, దామెర :** ఫిబ్రవరి 7న జరగబోయే లక్షల డప్పుల-వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా దామెర మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను నియమించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు పులుకుర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని వేయడం జరిగింది. పులుకుర్తి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా పరిమళ పాల్ మాదిగ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఈదునూరి రాకేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఈదునూరి శేవాగ్ మాదిగ, కమిటీ సభ్యులుగా గోవిందు సునీల్ మాదిగ, మహిపాల్ మాదిగ విజయ్ మాదిగ, యుగంధర్ మాదిగ, అభి మాదిగ, వికాస్ మాదిగ, విశాల్ మాదిగ తదితరులు కమిటీ మెంబర్స్ గా నియమించబడ్డారు. ఈ కమిటీని దామెర మండల అధ్యక్షుడు గోవింద్ రవికుమార్ మాదిగ అధ్యక్షతన నియమించడం జరిగింది.

# బీసీ రాజకీయ యుద్ధభేరికి సగరుల మద్దతు




■ చలో వరంగల్ సభను విజయవంతం చేయాలి

■ తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నాయకులు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఫిబ్రవరి 2న నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని తెలంగాణ సగర సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నలుబోల సతీష్ పిలుపునిచ్చారు. శుక్రవారం బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నలుబోల సతీష్ మాట్లాడుతూ ఈ సభకు సగర కులస్తులతో పాటు బీసీ కుల బంధువులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. చట్టసభలలో బీసీలకు ప్రాతినిధ్యం పెరిగే విధంగా పోరాడాలని కోరారు. చేతివృత్తుల వారికి ప్రత్యేక పరిశ్రమలు ఏర్పాటు చేసి గుర్తించాలన్నారు. అలాగే స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ విద్యార్థులకు పూర్తిగా ఫీజు చెల్లించాలన్నారు. ఈ సభను విజయవంతం చేసేందుకు ఉమ్మడి జిల్లాలోని సగరులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి, హనుమకొండ జిల్లా సగర సంఘం కోశాధికారి రఘు, కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మల్లేశం, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు, చిదురాల రాజు, శ్యామ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఏకంగా రూ.30 కోట్లు

## ప్రియాంక చోప్రాకు టాప్ రెమ్యునరేషన్

బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లాంగ్ గ్యాప్ తర్వాత ఈ భామ ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29తో ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పైకి గ్రాండ్ రీఎంట్రీకి రెడీ అయిందని తెలిసిందే. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇదిప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా అని తెలిసిందే. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందట. ఇదే నిజమైతే రీఎంట్రీ తర్వాత ప్రియాంకా చోప్రా తీసుకుంటున్న భారీ మొత్తం అవుతుందంటున్నారు సినీ జనాలు. మరి దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ప్రియాంకా చోప్రా ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. రాంచరణ్ నటించిన తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది.



## స్టైలిష్‌తో అదరగొడుతున్న ఆ హీరో భార్య

అల్ట్రా స్టైలిష్ లుక్‌లో మెరిసిపోతున్నదెవరో గుర్తు పట్టారా? ఆమె ఓ టాలీవుడ్ హీరో సతీమణి. పెళ్లికి ముందు పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. సహాయక నటిగానూ మెరిసింది. పెళ్లి తర్వాత కుటుంబానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చి సినిమాలకు దూరమైయింది. అయితే సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్ లో ఉంటోంది. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ గ్లామర్ అండ్ ఫ్యాషనబుల్ ఫొటోస్, వీడియోలను అందులో షేర్ చేస్తుంటుంది. అలా తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫొటోలు తెగ వైరలవుతున్నాయి. హీరో సతీమణి ఇంత స్టైలిష్ లుక్‌లోకి మారిపోయిందేంటి? అని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ ఈ అందాల తార ఎవరో గుర్తు పట్టారా? తను మరెవరో కాదు వరుణ్ సందేశ్ సతీమణి వితికా షేరు. వితిక 11 సంవత్సరాల వయస్సులో బాలనటిగా తన నటన జీవితాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత సందడి, రమ్మంది నాదం, భీమిలి కబడ్డీ జట్టు, ప్రేమ ఇష్క్ కాదల్, పడ్డానండి ప్రేమలో మరి, మహాబలిపురం సినిమాల్లో హీరోయిన్ గా, సహాయక నటిగా అలరించింది.



## ప్రభాస్ వంటకాలకు ఆ హీరోయిన్ ఫిదా

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ. ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ప్రభాస్ ఇంటి నుంచి పసందైన రుచులతో కూడిన భోజనం సెట్స్‌కు వస్తుంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రభాస్ తన ఆతిథ్యంతో ఊపిరాడకుండా చేస్తాడని ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు చాలా సందర్భాల్లో కూడా చెప్పారు. కాగా ఇప్పుడు ప్రభాస్ ఇంటి విందుకు ఫిదా అయిపోయిన వారి జాబితాలో ఫౌజీ హీరోయిన్ కూడా చేరిపోయింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది. సెట్స్‌లో బ్రేక్ టైంలో ప్రభాస్ కిచెన్‌లో వండిన హోం ఫుడ్‌ను ఆరగించింది ఇమాన్వీ. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో గ్లింప్స్ షేర్ చేసింది. రుచికరమైన యమ్మీ యమ్మీ భోజనం రుచి చూపించిన ప్రభాస్‌కు ధన్యవాదాలు అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.




## కొత్త స్క్రిప్ట్ రెడీ..

### కమల్‌హాసన్ ట్వీట్

కమల్ హాసన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి థగ్ లైఫ్. మణిరత్నం డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో కమల్ హాసన్‌ను ఓ రిపోర్టర్ మీ నెక్స్ట ప్రాజెక్ట్ విక్రమ్ 2 గురించి చెప్పాలని అడిగాడు. అయితే విక్రమ్ 2పై కామెంట్ చేయకుండా.. నేను మరొక స్క్రిప్ట్ సిద్ధం చేశానన్నాడు కమల్ హాసన్. అంతేకాదు ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి కూడా వెళ్తుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. మరి కమల్ హాసన్ ఎలాంటి కథ రెడీ చేశాడు.. ఇంతకీ ఈ మూవీని స్వయంగా నటిస్తూ.. కమల్ హాసనే డైరెక్ట్ చేస్తాడా..? వేరే వారికి దర్శకత్వ బాధ్యతలు అప్పగిస్తాడా..? అనేది మాత్రం సస్పెన్స్ నెలకొంది. థగ్‌లైఫ్ చిత్రంలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీని కమల్ హాసన్–ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్–ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

## భారీ అంచనాలను పెంచుతున్న వీడి-12



లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలన్న కసితో ఉన్న విజయ్ దేవరకొండ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి వీడీ12. జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిర్మాత సూర్య దేవర నాగవంశీ అదిరిపోయే అప్‌డేట్ అందించాడు. మీ అందరి నిందల తర్వాత నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఆ టైటిల్ ఏమై ఉంటుందా అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్–శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. విజయ్ దేవరకొండ ఇందులో పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం.



WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శుక్రవారం, జనవరి 31, 2025

# పన్నుల లెక్క తేల్చండి

- బడా బకాయిదారులపై దృష్టి సారించండి
- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
- ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో సమీక్ష



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బడా పన్ను బకాయిదారులపై ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో పన్ను వసూళ్ల పురోగతిపై కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పన్ను వసూళ్లు జరగలేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులు అలసత్వాన్ని వీడి ప్రణాళిక బద్ధంగా సమగ్ర కార్యాచరణ రూపొందించుకొని పన్ను వసూళ్లు చేయాలన్నారు. ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం రూ.11621.26 లక్షలు కాగా ఇప్పటివరకు రూ.4511.32 లక్షలు అనగా 39 శాతం, నల్లా పన్ను వసూళ్ల లక్ష్యం రూ.6688.02 లక్షలు కాగా రూ.1084.66 మాత్రమే వసూలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ, రెవెన్యూ అధికారులు షహజాది బేగం, శ్రీనివాస్, యూసుఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రీవెన్స్ సమస్యలు పరిష్కరించాలి..

గ్రీవెన్స్ లో వచ్చిన సమస్యలను టౌన్ ప్లానింగ్ అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత విభాగ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో కమిషనర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, రజిత, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



### క్రీడల్లో గెలుపోటములు సహజం..

క్రీడల్లో గెలుపోటములు సహజమని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయ పడ్డారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా పరిధిలోని కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లు, మీడియా, అధికారులు, సిబ్బందికి క్రికెట్, షటిల్, క్యారమ్స్, చెస్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్, బ్యాడ్మింటన్ తదితర క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రవీందర్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలు నేటి తరం వారికి ఆదర్శం

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- ఉద్యోగ విరమణ పొందిన పోలీసులకు సన్మానం

**వరంగల్ వాయిస్, క్రైం :** మీ సేవలు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు, ఎస్సైలు సారంగపాణి, రవీందర్, రమేష్, గోవర్ధన్ లను వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీరు పదవీ విరమణ పొందినా మీ గౌరవం తగ్గదన్నారు. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలన్నారు. నిత్యం వ్యాయామం కొరకు కొద్ది సమయాన్ని కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏసీపీలు పార్థసారథి, సురేంద్ర, ఆర్ఐలు సతీష్, శ్రీనివాస్, ఆర్ఎస్ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 2న మెగా ఉచిత వైద్య శిబిరం

- నక్కలపెల్లిలో ప్రత్యేక క్యాంపు
- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న ఖిలా వరంగల్ మండలం నక్కలపెల్లి గ్రామంలోని బొడ్రాయి వద్ద ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఐఎంఏ వరంగల్ శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజిత్ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్న ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, నరముల వైద్యులు, ఎముకల వైద్యులు, కంటి, చెవి ముక్కు గొంతు (ఈఎన్టీ), స్త్రీల వైద్య నిపుణులు, చిన్న పిల్లల వైద్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. బీపీ, షుగర్, ఎముకల సాంద్రత పరీక్షలతో పాటు అవసరం ఉన్నవారికి ఈసీజీ పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయడంతో పాటు, ఔషధాలను కూడా ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# బీసీ సైకిల్ యాత్రకు సంఘీభావం

- ఐక్య ఉద్యమాలతోనే అధికారం సుసాధ్యం
- ఇంటలెక్చువల్ ఫోరం వరంగల్ జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కొంగ వీరస్వామి
- ఆల్ ఇండియా ఓబీసీ చైర్మన్ సాయిని నరేందర్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనతో పాటు కామారెడ్డి డిక్లరేషన్ అమలు డిమాండ్ చేస్తూ గత 13 రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొనసాగుతున్న బీసీ ఆజాధి సైకిల్ యాత్రకు వివిధ బీసీ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. జనవరి 19న జనగామ జిల్లా ఖిలాశపూర్ లో ప్రారంభమైన సైకిల్ యాత్ర శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ కు చేరుకున్న సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కొంగ వీరస్వామి, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. బీసీ ఉద్యమకారులు బత్తుల సిద్దేశ్వర్లు, చాపర్తి కుమార్ బృందం చేస్తున్న సైకిల్ యాత్ర చాలా గొప్పదని, చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల కోసం గత పార్లమెంటు ఎన్నికల ముందు 400 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన వీరు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కోసం ఆమరణ నిరహార దీక్ష చేశారన్నారు. సైకిల్ యాత్రకు సారథ్యం వహిస్తున్న బత్తుల సిద్ధేశ్వర్లు, ఛాపర్తి కుమార్ గాడ్దే మాట్లాడుతూ పల్లెను గెలిచి ఢిల్లీ మెడలు వంచాలని, స్థానిక సంస్థల్లో బీసీలు ఎక్కువ సీట్లు గెలిచేందుకు హనుమకొండ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 2 న జరుగు బీజీ రాజకీయ యుద్ధభేరిలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ బీసీలవి కాని ఎన్నో పోరాటాల్లో వారు పాల్గొని ప్రాణ త్యాగాలు చేశారని, ఇప్పుడు వారికోసమే ఉద్యమం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. సబ్బండ వర్గాల ఐక్యంగా ముందుకు సాగితే మన వాటా మనం సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్పూరి ఠాకూర్ ఫౌండేషన్ నాయకులు గొల్లపల్లి వీరస్వామి, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అద్యక్షులు డాక్టర్ చంద మల్లయ్య, వివిధ సంఘాల నాయకులు సిలువేరు శంకర్, దిడ్డి ధనలక్ష్మి, తాటికొండ సద్గుణ, కొంగ నరహరి, నవ్య, సతీష్, శోభారాణి గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ క్రీడల్లో రాణించిన ఏసీపీలు

- సత్తా చాటిన వరంగల్ పోలీసులు
- అభినందించిన సీపీ



**వరంగల్ వాయిస్, క్రైం :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు మధుసూదన్, అనంతయ్య, జితేందర్ రెడ్డి రాణించారు. ఈ క్రీడల్లో బ్యాడ్మింటన్ క్రీడలో 55 వయస్సు విభాగం డబుల్స్ లో జితేందర్ రెడ్డి – మధుసూదన్ జోడి బంగారు పతకాన్ని గెలుచుకోగా, బ్యాడ్మింటన్ 50 వయస్సు డబుల్స్ విభాగంలో జితేందర్ రెడ్డి – అనంతయ్య జోడి రజిత పతకాన్ని గెలుచుకున్నారు. టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీల్లో ఏసీపీలు మధుసూదన్ – అనంతయ్య జోడీ కాంస్య పతకాన్ని గెలుచుకోగా, బ్రాండ్ పెన్ బ్యాడ్మింటన్ లో జితేందర్ రెడ్డి విజయం సాధించి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో పాటు జట్టు మేనేజర్ నాగయ్య క్రీడల్లో విజయం సాధించిన ఏసీపీలను అభినందించారు.

### షటిల్ విభాగంలో..

కరీంనగర్ లో జరిగిన పోలీస్ స్టేట్ మీట్ క్రీడల్లో వరంగల్ కు చెందిన షటిల్ క్రీడాకారు కట్ల శీను, ఎస్. ఓదయ్య 50+షటిల్ విభాగంలో కాంస్య పతకాలు సాధించారు. వీరికి కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి మెడల్స్ అందజేశారు. షటిల్ లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడంపై జేఎన్ఐఎస్ క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు. కట్ల శ్రీను మెడల్ సాధించడం పట్ల టీబీఏ అధ్యక్షులు బోద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి గడ్డం కేశవ మూర్తి హర్షం వ్యక్తం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com